
ప్రజాశక్తి
శనివారం 23 నవంబర్ 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





కరెంట్ షాక్‌తో రైతు మృతి



ప్రజాశక్తి-కావలి

నెల్లూరు జిల్లా కావలి మండలం, మోర్లవారి పాలెం గ్రామానికి చెందిన కట్టా ప్రభాకర్ అనే గిరిజన రైతు కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడు. ఈ సంఘటన శుక్రవారం జరిగింది. వివరాలమేరకు.. ప్రభాకర్ వ్యవసాయం చేసుకుని జీవిస్తున్నాడు. కట్టా ప్రభాకర్ పొలంలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ఫీజు చెడి పోయింది. ప్రభాకర్ ఫీజు వేసి ఆన్ చేయబోగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి కింద పడిపోయాడు. పక్క పొలంలోని కొందరు ప్రభాకర్‌ను చికిత్స నిమిత్తం కావలి ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. డాక్టర్ పరీక్షించి, ప్రభాకర్ మృతిచెందినట్లు తెలిపారు. ప్రభాకర్ భార్య దేవి కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది.సదరు రిపోర్టు పై కావలి రూరల్ ఎస్ఐ రాజేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు.

అసెంబ్లీలో వాణి వినిపించిన సభ్యులు..!

◆సభలో 'వేమిరెడ్డి'కి ప్రతి రోజూ అవకాశం
◆ముగిసిన సమావేశాలు

అసెంబ్లీ, శాసన మండలి సమావేశాల్లోని జిల్లా ఎంఎల్‌సి, ఎంఎల్‌ఎల తమ వాణిని గట్టిగానే వినిపించారు. సభలో జరిగిన అనేక చర్చల్లో జిల్లా నుంచి ప్రతి రోజు సభ్యులకు అవకాశం వచ్చింది. ఈనెల 18 నుంచి 22 వరకు సమావేశాలు నిర్వహించారు. జిల్లాలోని గిరిజనులు, విద్యార్థులు, యువత, పరిశ్రమలు ఏర్పాటు, ఉదయగిరి ప్రాంత వెనుకబాటు తనం, వెలిగొండ ప్రాజెక్టు, బడ్జెట్ కేటాయింపులు ఇలా అనేక అంశాలను సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. కోవూరు ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి గతంలో ఏ సభ్యునికి, సీనియర్ నాయకులకు దొరకని అవకాశం దక్కింది. ప్రతి రోజు రెండు, మూడు ప్రశ్నలు ఆమె సభలో ప్రస్తావించారు. మండలిలో ఎంఎల్‌సి పి. చంద్రశేఖర్‌రెడ్డి అనేక సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చా,రు. నెల్లూరు జిల్లా నుంచి ఈ దఫా సభ్యులు అనేక విషయాలను సభలో ప్రస్తావించారు..



అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

అసెంబ్లీ సమావేశాలు ముగిశాయి. గతం కన్నా భిన్నంగా నెల్లూరు జిల్లా నుంచి ఎంఎల్‌సి, ఎంఎల్‌ఎలు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలు ఏవైనా సభలో ప్రస్తా వనకు వచ్చాయి. కోవూరు ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి మంచి అవకాశాలు వచ్చాయి.ప్రతి రోజూ రెండు,మూడు ప్రశ్నలు సభలో వేసి, అందరి దృష్టిని ఆకర్షించారు. జిల్లా లోని ఏ సభ్యులకు దక్కని అవాకశం ఆమె దక్కించుకుంది. ప్రశాంతిరెడ్డి కోవూరు నియోజకవర్గంలోని గిరిజనుల సమస్యలు, యానాదులు, చల్లయానాదులు, వారి సమస్యలను వివరించారు. గిరిజనులకు ఇళ్లు, విద్యార్థుల సమస్యలు, గిరిజనులకు ఆధార్‌కార్డుల జారీ, గిరిజనులకు కార్పొరేషన్ నిధుల మంజూరు, అర్హులకు పింఛన్లు ఇవ్వాలని, చేనేత కార్మికులకు టెక్స్‌టైల్ పార్కు వంటి కీలక అంశాలను ఆమె సభలో మాట్లా డారు. కొత్త సభ్యులైనా అయినప్పటికీ అనేక ప్రజాసమస్యలను ప్రస్తావించారు. తన మండలంలో విద్యార్థులు, అధ్యా పకులు, ఉద్యోగుల సమస్యలపై ప్రధా నంగా ప్రస్తావిం చారు. ప్రయి వేటు విద్యా సంస్థల్లో విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎప్పుడు ఇస్తారు. కోవూరు విద్యార్థుల ఇబ్బందులను ఆయన సభ దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. వైసిపి ప్రభుత్వ సమయంలోకన్నా ప్రస్తుతం ఆయన మంచి ప్రతిభ కనబరిచారు. గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న 1600 మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యో గుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో పని వేళలు పెంపును ఉప సంహరించు కోవాలని కోరారు. సర్వేపల్లి ఎం ఎల్ఏ సోమి రెడ్డి చంద్రమో హన్‌రెడ్డి, ఇరిగే షన్ ప్రాజెక్టులు, సాగునీటి సమస్యలు, పరిశ్రమల ఏర్పాటు, పోర్టులో సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. నెల్లూరు రూరల్ ఎంఎల్‌ఏ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కీలక మైన అంశాలు మాట్లా డారు. తన నియోజ కవర్గ సమస్యలతోపాటు, ముఖ్య మంత్రి ఎన్. చంద్రబాబు నాయుడుపై గత ప్రభుత్వం కుట్ర చేసి, జైల్లో పెట్టిన విషయంపై మాట్లాడారు. రాష్ట్రంలో ఇది చర్చనీయాంశమైంది. ఉదయగిరి ఎంఎల్‌ఏ కాకర్ల సురేష్, కందుకూరు ఎంఎల్‌ఏ ఇంటూరు నాగేశ్వరరావు, కావలి ఎంఎల్‌ఏ కావ్య కృష్ణారెడ్డి, తమ ప్రాంతాల్లోని సమస్యలు, నిధుల కొరత, ప్రభుత్వం ఏం చేయాలనే విషయమై నిలదీశారు. అదికారపక్షంలో ఉండి ప్రభుత్వంపై ప్రశ్నలు కురిపించి గతం కన్నా భిన్నమేనని చెప్పొచ్చు.



వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

తప్పు చేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి-నెల్లూరు: చట్టం అందరికీ సమానమే అని, తప్పు చేసింది అధికార పార్టీకి చెందిన వారైనా...ప్రతిపక్షపార్టీకి చెందిన వారైనా పోలీసులు అరెస్టు చేయాలని మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన నగరంలోని 5వ పట్టణ పోలీస్ స్టేషన్లో సోషల్ మీడియా వేదికగా వైసిపి వారిపై అసభ్యకర పోస్టులు చేసిన వారిని కూడా అరెస్టు చేయాలంటూ స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసిపి అధికారంలో ఉన్నప్పుడు సోషల్ మీడియాలో నారా లోకేష్ ఆధ్వర్యంలో టిడిపికి చెందిన అనేకమంది అసభ్యకరం పోస్టులు చేశారన్నారు. కానీ తాము ఏనాడు వారిని ఎవరిని అరెస్టు చేయలేదన్నారు. రాష్ట్రంలో రాజ్యాంగం అమలు కావడం లేదని వాపోయారు. పోలీసులు చట్టపరంగా విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలన్నారు. కార్యక్రమంలో సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, జిల్లా పరిషత్ చైర్పర్సన్ అరుణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పన్నుల రెగ్యులరైజేషన్ పేరుతో భారాలు



కార్పొరేషన్ ఎదుట నినాదాలు చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

నగరపాలక సంస్థలో పన్నుల రెగ్యులరైజేషన్ పేరుతో ఇంటి పన్నులు, కుళాయి పన్నులు భారీగా పెంచే చర్యలను తక్షణమే నిలిపివేయాలని సిపిఎం నగర కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం కార్పొరేషన్ కార్యాలయం సూపరింటెండెంట్ ఇంజినీర్ రామ్మోహన్‌ను కలిసిన సిపిఎం నగర కమిటీ బృందం ఈ మేరకు వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు,నగర కార్యదర్శి వర్గ సభ్యులు జి. నాగేశ్వరావు మాట్లాడుతూ నగరపాలక సంస్థ పరిధిలో రెగ్యులరైజేషన్ పేరుతో ప్రజలపై భారాలు మోపడానికి 54 వార్డులకు గాను 166 టీములను రంగంలోకి దించారన్నారు. పన్నుల బకాయిలు చెల్లించని వారిపై కార్పొరేషన్ అధికారులు దౌర్జన్యం చేసి కరెంటు సరఫరా నిలిపివేయడం సరియైన చర్య కాదన్నారు. కార్పొరేషన్ లో కుళాయి కనెక్షన్లు నగరపాలక సంస్థ సిబ్బంది ద్వారా ఇవ్వడం జరిగిందన్నారు. వాటిని రెగ్యులరైజ్ చేయకపోవడం నగరపాలక సంస్థ అధికారుల లోపమేనని అన్నారు. కార్పొరేషన్ సిబ్బంది తప్పు చేస్తే ప్రజలకు జరిమానాలు వేయడం ఎంత మేరకు సమంజసమన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగున్న ప్రతి కుళాయినీ ఉచితంగా క్రమబద్ధీకరించాలి. మిగతా కుళాయిలను తక్కువ మొత్తాలకు రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా కుళాయి కనెక్షన్లు క్రమబద్ధీ కరించాలన్నారు. 2022వ సంవత్సరంలో పన్నుల రెగ్యులరైజేషన్ కార్యక్రమం నిర్వహిం చాలని అన్నారు. 1,40,000 అసెస్మెంట్ లకు కొలతలతో కూడిన పన్ను విధించడం జరిగిందన్నారు. మరలా ఇప్పుడు భారాల మోపేందుకు గాను రెగ్యులరైజేషన్ పేరుతో ఈ చర్యలకు పాల్పడుతున్నారన్నారు. కార్పొరేషం లోని ఇంటి పన్నుల బకాయిలలో అధిక శాతం వడ్డీ రూపంలో ఉన్నదేనని అన్నారు.ఆదాయ మార్గాలు పెరగాలంటే అనేక అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాల నుండి చెల్లించాల్సిన ఆస్తి పన్ను 25 కోట్ల రూపాయలకు పైగా బకాయిలు ఉన్నాయన్నారు. అక్రమ లేఅవుట్ ల నుండి ఏ ఫీజులు వసూలు చేయడం లేదన్నారు. బిల్డింగ్ రెగ్యులరైజేషన్, బిల్డింగ్ పీనలైజేషన్ సక్రమంగా అమలు చేయవచ్చునని తెలిపారు. నగరంలో 75 శాతంకు పైగా పట్టాలు లేకుండా రిజిస్ట్రేషన్ విలువతో పన్నులు విధించడం ఎంత మేరకు సబబు అని అన్నారు.ప్రజల బాధల గురించి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. అలాకాకుండా ప్రజలపై పన్నుల భారాలు మోపుతున్నారన్నారు. బలవంతంగా పన్నులు వసూలు చేయడం లాంటి చర్యలకు పాల్పడితే ప్రజా ఉద్యమాలు చేపడతామని హెచ్చరి ంచారు. కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి.సూర్యనారాయణ, కాయంబు శ్రీనివాసులు, నగర కమిటీ సభ్యులు మూలం ప్రసాద్, బీపీ నరసింహ, కత్తి పద్మ,షేక్ రషీద్, అత్తిమూరు శ్రీనివాసులు, ఎం. చిరంజీవి, కే ఏమేలు, కెవి రమణారెడ్డి, అల్లంపాటి శ్రీనివా సులు రెడ్డి, షేక్ ఫయాజ్, కె.చంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

సరసమైన ధరలకే నిత్యావసర సరుకులు



ప్రజాశక్తి-నెల్లూరు: సరసమైన ధరలకు నిత్యావసర సరుకులను వినియోగదారులకు అందించేందుకు ప్రతి మండలంలో ప్రత్యేక కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జిల్లా స్థాయి ధరల నియంత్రణ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపిక చేసిన కేంద్రాల్లో, రైతు బజార్లలో పామాయిల్ ప్యాకెట్ ను 110/- లకే వినియోగదారులకు అందించాలన్నారు. పారదర్శకత కోసం ఈ ధరలను సూచించే స్పష్టమైన బోర్డు ఉండేలా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం సరసమైన ధరలకు అందిస్తున్న నిత్యావసర సరుకులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరకు పామాయిల్ అమ్మకపోతే, అలాంటి వ్యాపారులపై కఠిన చర్యలు తప్పవన్నారు. అంతే కాకుండా ప్రభుత్వం తయారుచేసిన ప్రత్యేక యాప్ లో హెూల్ సేల్ షాపుల్లోని నిల్వలను నమోదు చేయాలన్నారు. అదేవిధంగా రైతు బజార్లలో నాణ్యమైన ఉల్లిపాయలు కిలో 35 రూపాయలకే అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకో వాలన్నారు. అదేవిధంగా ధరల నియంత్రణ కమిటీ సమావేశంను తరచుగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ధరల నియంత్రణ సెల్ ను కొత్తగా ఏర్పాటు చేశామన్నారు. ప్రతిరోజూ ఒక హోల్ సేల్, ముగ్గురు రిటైల్ వ్యాపారస్తుల నుండి ధరల వివరాలు సేకరించి నివేదిక పంపాలన్నారు.ఈ సమావేశంలో డిఎస్ఒ వెంకటరమణ, మార్కెటింగ్ శాఖ ఏడి అనిత, పౌరసరఫరాల డి ఎం నరసింహారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, వివిధ ఆయిల్ వ్యాపారస్తులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



'పోలంరెడ్డి'కి బీద అభినందనలు

ప్రజాశక్తి-కోవూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన పోలంరెడ్డి దినేష్ రెడ్డిని విజయవాడ లోని వారి కార్యాలయంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువా తో సన్మానించి, పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు. తమను ఇచ్చిన బాధ్యతలను పూర్తి స్థాయిలో నిర్వహించాలని కోరారు.

కమిషనర్‌ను కలిసిన పీ.డీ.



ప్రజాశక్తి-నెల్లూరు: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) జిల్లా నూతన ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా రాధమ్మ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ఆమె నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ ఐఎఎస్., ను శుక్రవారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

సత్తా చాటిన నారాయణ విద్యార్థులు

ప్రజాశక్తి-కందుకూరు: కోవూరు రోడ్డు లోని నారాయణ ఒలింపియాడ్ పాఠశాల విద్యార్థులు ఒంగోలు లోని కాపు కల్యాణ మండపంలో నిర్వహించినమాస్టర్ ఒరేటర్ కాంటెస్ట్ పాల్గొని ప్రతిభను చాటారు.ఈసందర్భంగా ప్రిన్సిపల్ సుభాని మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు వివిధ రకాల పోటీలు దోహద పడతాయన్నారు. విద్యార్థులు అన్నీ రంగాలలో రాణించేలా తీర్చి దిద్దాలని తెలిపారు. హై స్కూల్ విభాగంలో పోటీలో పాల్గొన్న విజేతలు



వరుసగా యన్.రిత్విక్, మనుశ్రీ, చేతన, లక్ష్మి హరిణి లను, స్కూల్ విభాగంలో వివన్ ,రహీం ,జాహ్నవి, బెస్ట్ పర్ఫామెన్స్ మను శ్రీ, హరిణి, రాము లను పాఠశాలప్రధానోపాధ్యాయులు ఎస్ కె యమ్ సుభాని విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఏ జి ఎం పెద్దిరెడ్డి, ఆర్ ఐ విజయలక్ష్మి, సాఫ్ట్ స్కిల్స్ మేనేజర్ సాదిక్ ,ఆర్ ఎస్ టి జీవన్ ,కోఆర్డినేటర్ స్వాతి, వైస్ ప్రిన్సిపల్ ఆశ క్రాంతి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంటల సాగుపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు మండలంలోని మోపాడు గ్రామంలో గ్యాప్ (గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీసు) పోలంబడి మండల వ్యవసాయాధికారి వి రాము ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. ఎఒ వి రాము మాట్లాడుతూ పొలంబడిలో రైతులకు సమగ్ర పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించి రైతులకు మంచి నాణ్యమైన అధిక దిగుబడులు పొందుటకు సలహాలు సూచనలు ఇవ్వటమే దీని ఉద్దేశమని తెలిపారు.కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఇ. రమణయ్య, రైతులు పాల్గొన్నారు.

నారా లోకేష్‌ను కలిసిన ఎంఎల్ఎ ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ లో ప్రజా పద్దుల కమిటీ కమిటీ ఓటింగ్ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రివర్యులు నారా లోకేష్‌ని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూ ర్వకంగా కలిశారు.కందుకూరు నియోజక వర్గ విషయాలు వారిద్దరు చర్చించారు.



రావూరు, చేవూరులలో పొలం బడి

ప్రజాశక్తి-గుడ్లూరు రూరల్: మండలంలోని చేవూరు, రావూరు గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి రవికుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ, అనుబంధ రంగాలు పొలం పిలుస్తోంది వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు వ్యవసాయ విస్తరణ కార్యక్రమం చేపట్టామన్నారు. రూట్ డిప్పింగ్ మెథోడ్ (మందు ద్రావణంలో వేరు ముంచు పద్ధతి) ప్రాముఖ్యతను వివరించారు.

పూడికతీత పనులు

ప్రజాశక్తి-గుడ్లూరురూరల్: బసిరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని చెంచిరెడ్డిపాలెం గ్రామంలో శుక్రవారం ఏడేళ్ల కిందట పూడిక తీసిన పంట కాలువను ఇప్పుడు తీయిస్తున్నారు. అందులో భాగంగా పంట కాలువకు గృహాల్లో నుంచి వస్తున్న మరుగుదొడ్ల నుంచి వస్తున్న వ్యర్థాలను పైపుల ద్వారా పంట కాలువకు వదిలేస్తున్నారు.దీంతో పంట కాలువ పూర్తిగా పూడిపోయి దోమలకు నిలయాలుగా మారుతున్నాయి. ఆక్రమణలకు పాల్పడిన వారందరికీ నోటీసులను జారీ చేయాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. భవిష్యత్తులో ఈ పంట కాలవను ఉపాధి హామీ పథకం ద్వారా బాగు చేసుకునే వీలు ఉంటుందని గ్రామస్తులకు తెలియజేశారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొని సహకరిస్తున్నందుకు గ్రామస్తుల ందరికీ ఎంపీడీఓ వెంకటేశ్వరరావు ధన్యవాదాలు తెలియజేశారు.



పనులు చేస్తున్న దృశ్యం

పశు సంవర్ధక శాఖ సమీక్ష

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు డివిజన్ పశు సంవర్ధక శాఖ ఉప సంచాలకుల కార్యాలయంలో డివిజన్ లోని ఎడిఎలు, పశు వైద్యుల తో సమీక్ష సమావేశం శుక్రవారం ఉపసంచాలకులు డాక్టర్ జి.శ్రీధర్ రావు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా జెడి. రమేష్ నాయక్ హాజరై అఖిల భారత 21 వ పశు గణన పా రదర్శకంగా చేయాలనీ డివిజన్ లో నియమించిన 69 ఎన్యుమారేటర్స్ లు డివిజన్ లోని 1,10,204 గృహాలలో పశు గణన చేయాలనీ చెప్పారు. ఈ కార్యక్రమం 28-02-2025 వరకు జరుగుతుం దన్నారు కార్యక్రమంలో సహాయ సంచాలకులు, డాక్టర్ పి. శ్రీనివాసులు, డాక్టర్. చైతన్య కిషోర్, డాక్టర్. మంజునాథ్,డాక్టర్ . వై. శ్రీకాంత్ డివిజన్ పశువైద్యులు, పారా సిబ్బంది పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు: కందుకూరు నియోజకవర్గంలో దళిత సంఘాల కార్యాలయంలో మాల మహానాడు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పివి రావు విగ్రహా విష్కరణ కరపత్రాన్ని ఎబిఎంఎస్ గౌరవ సలహాదారులు పాలేటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాలేటి కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రకాశం జిల్లా ఒంగోలులోని కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా మాలల కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడి ఢిల్లీలో చనిపోయిన పివి రావుని స్మరించుకుంటూ ఒంగోలులో డిసెంబర్ 22న మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు దాసరి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి అవిష్కరించడం సంతోషిచదగ్గ విషయమన్నారు.

ఇద్దరు దొంగలు అరెస్ట్

ప్రజాశక్తి-కందుకూరు: వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు పాత నేరస్తుల అరెస్టు చేసి వారి వద్ద నుంచి110 గ్రాముల బంగారం, 90 గ్రాముల వెండి, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు కందుకూరు డిఎస్పి సిహెచ్ వి సుబ్రహ్మణ్యం తెలిపారు. డిఎస్పి బాల సుబ్రమణ్యం తెలిపిన వివరాల మేరకు.. కందుకూరు నియోజకవర్గం పరిధిలోని వలేటివారిపాలెం మండలంలో ఇటీవల జరిగిన వరస దొంగతనాల కేసును కందుకూరు పోలీసులు ఛేదించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ వలేటివారిపాలెం మండలం అయ్యవారిపల్లి గ్రామంలో ఈనెల 7న మద్దులూరి ప్రభాకర్ ఇంటికి తాళం వేసిన సందర్భంలో తలుపు పగలగొట్టి బీరువాలో ఉన్న సుమారు 83 గ్రాముల బంగారు అభరణాలు దొంగతనం చేసి వాహనంపై గుంటూరుకు చెందిన పాత నేరస్తులు చిల్లర సురేష్ ,కావలి బాలకృష్ణ రెడ్డి నగర్‌కి చెందిన సయ్యద్ ఫయాజ్ వెళ్లారన్నారు. వీరు పాత నేరస్తులని పేర్కొన్నారు. ఎస్పి కృష్ణ కాంత్ ఆదేశానుసారం గుడ్లూరు సిఐ జి.మంగారావు, వలేటివారిపాలెం ఎస్ఐ మదిరి నాయుడు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది శుక్రవారం ఇరువురు నిందితులు కందుకూరు పామూరు రోడ్డు కూడలి వద్ద సంచరిస్తూ ఉండగా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేశారని తెలిపారు. కానిస్టేబుల్ జై మునికృష్ణ, ఎన్ కిషోర్, కే.మహేంద్రాలను డిఎస్పి అభినందించారు.



మాట్లాడుతున్న డిఎస్పి

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మాదక ద్రవ్యాలు సేవించి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని ఎస్ఐ వీరేంద్ర బాబు సూచించారు. స్థానికఎన్.డి.ఆర్ ప్రభుత్వ జూనియర్ క ళాశాలలో శుక్రవారం మాదక ద్రవ్యాలు-వాటి చట్టాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ వీరేంద్ర బాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సైదాపురం: మాదకద్రవ్యాల అలవాటుతో భవిష్యత్తు నాశనమవుతుందని, మాదకద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని ఎస్ఐ ఎన్ క్రాంతి కుమార్. అన్నారు.ఎస్ఐ పర్యవేక్షణలో మాదకద్రవ్యాల నివారణ, ఈవ్ టీచింగ్- ర్యాగింగ్, సైబర్ క్రైమ్,, పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ క్రాంతి కుమార్ మాట్లాడుతూ గంజాయి, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడుతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు.కార్యక్రమంలో తహశీల్దార్, ఎంపిడిఒ పాల్గొన్నారు

సభ్యత్వ నమోదు చేయించుకోవాలి

ప్రజాశక్తి- లింగసముద్రం: టిడిపి సభ్యత కార్యక్రమాన్ని లింగసముద్రంలో మండల తెలుగు యువత అధ్యక్షులు అడపా రంగయ్య ఆధ్వర్యంలో విజయవంతంగా జరుగుతుంది. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సూచనలతో సభ్యత్వ కార్యక్రమాన్ని వేగవంతం చేసినట్లు చెప్పారు.పంచాయతీలో ఈపాటికి 1000 సభ్యత్వాలు పూర్తయినట్లు తెలిపారు. ఇంకా సభ్యత్వాలు చేసుకునేవారు ఉన్నారన్నారు. పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం యువ నాయకులు నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని అన్నారు.ఇంకా మండలంలో గాని పంచాయతీలో గానీ సభ్యత్వాలు తీసుకోని కార్యకర్తలు వెంటనే పార్టీ సభ్యత్వం తీసుకోవాలన్నారు.మండలంలోని అన్ని గ్రామాల్లో నాయకులు సభ్యత్వ నమోదు కార్యక్రమంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కార్యకర్తలు అందరూ సభ్యత్వం తీసుకునేలా కృషి చేయాలని కోరారు.



బాల్య వివాహాలను నివారించాలి

ప్రజాశక్తి-సైదాపురం: స్థానిక జెడ్‌పిహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థులకు రాపూర్ ప్రాజెక్ట్ సిడిపిఓ సునంద ఆధ్వర్యంలో బాల్య వివాహాలు అరికట్టడం గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఓ ఎస్ సి షహనాజ్ మాట్లాడుతూ బాల్యవివాహలను అరికట్టేందుకు వంద రోజులపాటు బేటి బచావో బేటి బడావో అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల్యవివాహాలు అరికట్టడానికి హెల్ప్ లైన్ నెంబర్లు. 181,1098, 112,100, ఎప్పుడు ఎలా ఉపయోగించుకోవాలని ఎలాంటి సందర్భాల్లో ఉపయోగపడతాయో విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-గుడ్లూరు సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గుడ్లూరు సర్కిల్ సిఐ మంగారావు అన్నారు. ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో అవగాహన సదస్సు శుక్రవారం జరిగింది. పంచాయతీ అధికారుల అనుమతి లేకుండా ఇసుక తరలించొద్దని రెవెన్యూ అధికారి జి స్వర్ణ అన్నారు. మండలంలో పేకాట, కోడిపందేలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసులురెడ్డి మృతి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ న్యాయవాది టంగుటూరు పెద్ద శ్రీనివాసులురెడ్డి (75) శుక్రవారం మృతి చెందారు. గత కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాసులు రెడ్డిని చికిత్స నిమిత్తం కు టుంబ సభ్యులు నెల్లూరులోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చేర్చారు. ఆరోగ్యం కుదుట పడిన అనంతరం డిశ్చార్జ్ చేసి ఇంటికి తీసుకువచ్చిన తర్వాత మృతి చెందడం విచారకరం. పాతతరం రాజకీయ నాయకులు శ్రీనివాసు లు రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా, సెంట్రల్ బ్యాంక్ డైరె క్టర్ గా పదవులు చేపట్టారు. చిన్న శ్రీనివాసు లు రెడ్డి, పద్మనాభరెడ్డిలకు సోదరుడు. శ్రీనివాసులు రెడ్డి భౌతికకాయాన్ని కాంగ్రెస్, టీడీపీ, వైసీపీ రాజకీయ పార్టీల నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి-నెల్లూరు: విశాఖపట్నంలో లా విద్యార్థి పై జరిగిన లైంగిక దాడి సిగ్గుచేటని, ఈ ఘటనని ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, తదితర ప్రజాసంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. శుక్రవారం నగరంలోని డాక్టరు రామచంద్రారెడ్డి భవన్‌లో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా, ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి మస్తాన్‌బీ మాట్లాడుతూ రాష్ట్రంలో గత ఐదు నెలల నుండి అనేక మంది విద్యార్థులు మహిళల పైన దాడులు జరుగుతుంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తుందని ప్రశ్నించారు. దిశా నిర్భయాలాంటి చట్టాలు నామమాత్రంగానే ఉన్నాయన్నారు. దానివల్ల నిందితులు ఎక్కడ కూడా శిక్షార్హులు అవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గాఢ నిద్రలో నుంచి లేచి మహిళలపై జరుగుతున్న దాడులపై ఒక కమిటీని వేసి విచారణ జరిపించాలన్నారు. బాధితురాలి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎంవి రమణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. శ్రీహర్ష పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్‌కె మస్తాన్‌బీ

ప్రశాంతిరెడ్డికి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ఘనంగా నిర్వహించారు. విజయవాడ, నెల్లూరు, కోవూరులతోపాటు పలు ప్రాంతాల్లో ఆపార్టీ నాయకులు, కార్యకర్తలు ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేశారు. టిడిపి నాయకులు కేతండ్డి వినోద్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం విజయవాడలోని విపిఆర్ నివాసంలో ప్రశాంతి రెడ్డి విజయవాడలోని ఆమె నివాసంలో శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందించారు. సంపూర్ణ ఆయురారోగ్యాలతో, పేదల కోసం మరింత కష్టపడే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు. టిడిపి రాష్ట్ర కార్యాలయం, జిల్లా కార్యాలయం, అసెంబ్లీలో ఆమెకు ప్రత్యేకంగా అబినందనలు తెలిపారు.



పవన్‌కళ్యాణ్‌తో మాట్లాడుతున్న 'వేమిరెడ్డి'

డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ భేటి

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌తో కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రత్యేకంగా భేటి అయ్యారు. ప్రశాంతి రెడ్డి జన్మదినం సందర్భంగా పవన్ కళ్యాణ్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కోవూరు నియోజకవర్గానికి సంబంధించి వివిధ అంశాలను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లారు. పంచాయతీరాజ్ కు సంబంధించి గ్రామీణ రోడ్లు, ఉపాధి హామీ పనులు వంటి అంశాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

మాదక ద్రవ్యాలకు దూరం ఉండాలి

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా తదితర అంశాలపై నగరంలోని పలు కళాశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు పోలీసు శాఖ ఉన్నతాధికారులు అవగాహన సదస్సులు నిర్వహించారు. శుక్రవారం ఎస్పి జి.కృష్ణకాంత్ ,అడిషినల్ ఎస్పి సిహెచ్ సౌజన్య , నగర డిఎస్పి శ్రీనివాసులరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో డికెడబ్ల్యూ కళాశాల, గీతాంజలీ ఇంజినీరింగ్ కళాశాల, నారాయణ ఇంజనీరింగ్ కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులనుద్దేశించి పోలీసు అధికారులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి తమ జీవితాలకు బంగారు బాటలు వేసుకోవాలని, అందుకు అనుగుణంగా ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరుచుకొని, సమయాన్ని వినియోగించుకోవాలని సూచనలు చేశారు. అవగాహన కార్యక్రమాలలో ఎస్‌బి డిఎస్పి శ్రీనివాసరావు, రూరల్ డిఎస్పి గట్టమనేని శ్రీనివాసరావు, ఉమెన్ పోలీ స్టేషన్ డిఎస్పి రామారావు, సంబంధిత దర్గామిట్ట, బాలాజీ నగర్, కోవూరు, ఎస్‌బి, ట్రాఫిక్ సిఐ,ఎస్ఐలు, ఆయా కళాశాల ప్రిన్సిపల్, విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్పి కృష్ణకాంత్

వృద్ధుడి నేత్రదానం



వెంకటరమణయ్య (ఫైల్)

ప్రజాశక్తి-కావలి : కావలి మండలం పులిదొరువు గ్రామానికి చెందిన సూపర్వైజర్ వెంకట రమణయ్య (91) గురు వారం వృద్ధాప్యంతో మరణించగా, వారి కుమారులు ఉమా సాయి ప్రసాద్, కృష్ణ కిషోర్, గిరిచంద్ లు ఆయన నేత్రాలను దానం చేశారు. ఈ సందర్భంగా పెద్ద కుమారుడు ఉమాసాయిప్రసాద్ మాట్లాడుతూ తమతండ్రి చిరకాల కోరిక మేరకు ఆయన మరణానంతరం ఆయన కార్నియాలను రెడ్‌క్రాస్ ద్వారా దానం చేసినట్లు తెలిపారు. తమ తండ్రి ప్రముఖ గాంధేయవాది అని, దివంగత మాజీమంత్రి కలికి యానాదిరెడ్డి అనుచరుడిగా కొనసాగాడని వివరించారు. పులిదొరువు గ్రామంలో కోదండ రామస్వామి దేవాలయాన్ని నిర్మించారన్నారు. రక్తదానం, నేత్రదానంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండేవాడని, పలువురు బంధువులతో మరణానంతరం నేత్రదానం చేయించారన్నారు. శుక్రవారం పులిదొరువు గ్రామంలో రమణయ్య భౌతికకాయానికి రెడ్‌క్రాస్ ప్రతినిధులు డి.రవిప్రకాష్, కలికి శ్రీహరిరెడ్డి నివాళులర్పించారు. మోడరన్ ఐ బ్యాంక్ సిబ్బంది వేణుగోపాల్ ఆధ్వర్యంలో కార్నియాలను సేకరించారు.

పంటలు పరిశీలన



ప్రజాశక్తి-మర్రిపాడు : చేజర్ల మండల పరిధిలోని కంచాపురం, నాగులవెల్లటూరు గ్రామాలలో జొన్న, నిమ్మ పంటలను కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ జి.లలిత శివజ్యోతి ఆధ్వర్యంలో ఆత్మ పిడి శివన్నారాయణ, శాస్త్రవేత్తల బృందం పరిశీలించారు. డ్రోన్ ఉపయోగించి మందులను పిచికారి చేయడం ద్వారా సమయాన్ని, ఖర్చు తగ్గించుకోవచ్చని ఆత్మ పిడి శివన్నారాయణ తెలిపారు. శాస్త్రవేత్త డాక్టర్ కె.కిరణ్‌కుమార్ రెడ్డి, శాస్త్రవేత్త డాక్టర్ డి.విజయకుమార్ నాయక్ పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు పట్టివేత

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండల కేంద్రమైన ఎఎస్‌పేటలోని సాయిబాబా గుడి వద్ద పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తుండగా మండలంలోని జమ్మవరం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అక్రమ మద్యం 14 బాటిళ్లను తరలిస్తూ పట్టుబడ్డాడు. అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో ఎఎస్ఐ భాస్కర్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పిల్లలకు దుప్పట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి : కావలి సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉపాధ్యాయులు ప్రవీణ్, మేరీనా, వనజ, అన్నపూర్ణమ్మ, జెవిలలిత, శ్రీహరి, రమణ ఆ స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ విమల రాణి జన్మదినాన్ని పట్టణంలోని తుఫాన్ నగర్ శుక్రవారం సంయుక్త సేవాసంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆ సంస్థ ద్వారా చదువుకుంటున్న పేద పిల్లలకు దుప్పట్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ సిస్టర్ విమల రాణి పాల్గొని పిల్లల మధ్య కేక్ కటింగ్ చేసి, అనంతరం పేదపిల్లలకు దుప్పట్లు అందజేశారు.

ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని పోలిరెడ్డిపాలెం గ్రామస్తులు టిడిపి నాయకులు తిరుమూరు అశోక్‌కుమార్ రెడ్డి, స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అమ్మవారి ప్రసాదం పంపిణీ చేశారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఆయా ఇఓ. ఆర్య భూమి శ్రీనివాసులు రెడ్డి, జొన్నవాడ గ్రామ సర్పంచ్ పెంచలయ్య, ఎంపిటిసి యడ్లపల్లి నాగరాజు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

'చెత్త నుంచి సంపద'పై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి-కావలి : కావలి వెంగళరావు నగర్‌లోని శ్రీ పొట్టిశ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాల 10వ ఆంధ్ర నావెల్ యూనిట్ ఆధ్వర్యంలో ఎన్.సి.సి. కేడెట్స్ చెత్త నుండి సంపదను ఎలా సృష్టించాలో అనే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని పాఠశాల ప్రధానోపాధ్యాయులు హయ్యుల్ హయ్యుమ్ ప్రారంభిస్తూ కేడేట్స్‌ను ఉద్దేశించి నేటి రోజుల్లో చెత్త నుండి సంపదను సృష్టించటం చాలా అవసరం అని, ఆ మార్గాలను ప్రజలకు వీలైనంత ఎక్కువగా చేరువ అయ్యేట్లుగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమం మొత్తం ఎన్.సి.సి. థర్డ్ ఆఫీసర్ తిప్పిరెడ్డి కొండారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

న్యాయవాదుల పరిచయ కార్యక్రమం

ప్రజాశక్తి-కావలి : కావలి న్యాయవాదుల సంఘం తరఫున శుక్రవారం నూతనంగా న్యాయవాది వృత్తిలోకి వచ్చిన జూనియర్ న్యాయవాదుల పరిచయ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కావలి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కాటా సురేందర్ రెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శోభా, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జీ సుధాకర్, స్పెషల్ మెజిస్ట్రేట్ పరశురామ్‌లు పాల్గొన్నారు. సీనియర్ న్యాయవాదులు దేవరపల్లి వేణుగోపాల్ రెడ్డి, ఎస్.ఎక్స్.కెన్నెడీ, పివి శివప్రసాద్ రెడ్డి, ఎ.జగన్మోహన్ రావు, ఐ.సాయి ప్రసాద్ వారి వారి అనుభవంలో చేసిన కేసులు గురించి వివరించారు. న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి మిట్టపల్ల జయప్రకాష్, జూనియర్ న్యాయవాదులు డ్రెస్‌కోడ్ గురించి, కోర్టు హాలులో ఏ విధంగా నడుచుకోవాలని జూనియర్ న్యాయవాదులకు చక్కగా వివరించారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం వైస్ ప్రెసిడెంట్ సి.హెచ్.సునీల్ బాబు, స్పోర్ట్స్ అండ్ గేమ్స్ సెక్రటరీ అభిషేక్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు శ్రీకాంత్ మహిళ ప్రతినిధి జ్యోతి, జ్యోతి మరియ, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ టి.మల్లికార్జున్, పి.వి.రమణారెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

బాలికల అక్రమ రవాణాను నివారించాలి

ప్రజాశక్తి-కావలి : సమాజంలో బాలికల అక్రమ రవాణాను నియంత్రించి బాలికలను రక్షించాలని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో కిషోర్ బాలికలకు అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సి.హెచ్.లావణ్య, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుహాసిని, అంగన్‌వాడీ కార్యకర్తలు రమాదేవి, ప్రభావతి, శివ లీల, సుకన్య, సుశీల, కిషోరి, బాలికలు, తదితరులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ప్రతిఒక్కరూ బయోమెట్రిక్ హాజరు వేయాలని ఎంపిడిఓ ఐజాక్‌ప్రవీణ్ అన్నారు. మండలంలోని వెన్నవాడ, బోయల చిరువెళ్ళ గ్రామ సచివాలయాలను ఆయన శుక్రవారం సందర్శించారు. సిబ్బంది బయోమెట్రిక్ హాజరు వివరాలను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, బోయిల్లచిరువెళ్ళ పంచాయతీ కార్యదర్శి కార్తీక్, స్వచ్ఛ భారత్ కోఆర్డినేటర్ బ్రహ్మయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-అనంతసాగరం : అనంతసాగరంలో గ్రంథాలయంలో 14వ తేదీ నుండి ప్రారంభమైన 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శుక్రవారం ముగింపు, బహుమతి ప్రదాన కార్యక్రమంతో ముగిశాయి. కార్యక్రమానికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత విశ్రాంత ప్రధాన ఉపాధ్యాయులు పాపిశెట్టి నరసింహులు, విశ్రాంత డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ గాడి సుధాకర్ పాల్గొని సరస్వతిదేవి చిత్రపటానికి పూలమాలవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్, నరసింహులు, సిఆర్‌పి మహబూబ్ బాషాలను గ్రంథాలయం శాఖ తరపున శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సిఆర్‌పి మహబూబ్ బాషా, ఐఆర్‌టి నరసింహ, వికాస్ హై స్కూల్ పిఇటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలోని పురుగు మందులు, ఎరువులు, విత్తనాల దుకాణాలను ఇంటర్నల్ స్క్వాడ్ అధికారులు కందుకూరు వ్యవసాయ సహాయక సంచాలకులు పి.అనసూయ, కావలి, వ్యవసాయ శాఖ అధికారులు ఎ.లలిత, ఎస్.విజయలక్ష్మి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. స్టాకు సంబంధించిన రికార్డులను ఇన్వాయిస్ బిల్లులను పరిశీలించారు. స్టాక్ రిపోర్ట్‌కు గ్రౌండ్ బ్యాలెన్స్‌కు తేడా ఉన్నందున 15,27,700 విలువ గల ఎరువులను అమ్మకాలు నిలిపివేశారు. రైతులకు ఎరువులను ఎంఆర్‌పి ధరలకే విక్రయించాలని సూచించారు.

ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని వేల్పులగుంట గ్రామంలో పొగాకు పంట బదులుగా ప్రత్యామ్నాయ పంటలుగా మినుము, సెనగ, పెసర లాంటి పప్పు ధాన్యాల సాగుపై మండల వ్యవసాయ అధికారిని రజిని ఆధ్వర్యంలో ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు దేవసేనమ్మ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎఫ్‌పిఓ చైర్మన్ ఎన్ శ్రీనివాసులు నాయుడు, ఎఇఓ చిరంజీవి, విఎఎ హేమంత్, ఎహెచ్ఎ నవాజ్ రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలి

- మండలిలో ఎంఎల్‌సి పర్వతరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : రాష్ట్రంలోని ప్రయివేటు విద్యాసంస్థలలో చదివే పేద విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే చెల్లించి, క్లారిటీ ఇవ్వాలని ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మండలిలో ఈ అంశంపై ఆయన మాట్లాడారు. సమస్యల పై మంత్రిని క్లారిటీ ఇవ్వాలని కోరారు. 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంటు బకాయిలు తక్షణమే చెల్లించాలని కోరారు.

గిరిజన సమస్యలను పరిష్కరించాలి

- అధికారులకు కలెక్టర్ ఆనంద్ ఆదేశాలు



మాట్లాడుతున్న కలెక్టర్ ఒ.ఆనంద్

ప్రజాశక్తి-కొడవలూరు

గిరిజన సమస్యలపై ప్రత్యేక దృష్టితో సమస్యలను సత్వరం పరిష్కరించాలని కలెక్టర్ ఒ.ఆనంద్ అధికారులు ఆదేశించారు. ఆయన శుక్రవారం కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం ఎస్‌టి కాలనీని అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా ఎస్‌టిలకు అవసరమైన ఆధార్ కార్డులు, ఉపాధి హామీ, గృహనిర్మాణ సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి త్వరగా పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఆదివాసి దినోత్సవ కార్యక్రమంలో కొంతమంది ఎస్‌టి నాయకులు ముఖ్యంగా యానాదులు ఎదుర్కొంటున్న సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని కలెక్టర్ తెలిపారు. అనంతరం అసోసియేషన్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (ఎఆర్‌డి) సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్‌టి మహిళల నుండి అర్జీలు స్వీకరించారు. గత రెండు, మూడు నెలలుగా ఎస్‌టిలకు ఆధార్ కార్డులు బర్త్ సర్టిఫికెట్లు అందించే అంశాలను సమీక్ష చేస్తూ అధికారులకు ఆదేశాలు ఇస్తున్నామన్నారు. 2వేల మందికి ఆధార్ కార్డులో అందించాలని అనుకున్నామని, అయితే అడ్డంకులు ఎదుర్కొంటూ ఇప్పటివరకు 200 మందికి ఇచ్చామన్నారు. ఎస్‌టి కుటుంబాలకు ఇళ్ల స్థలాల కేటాయింపు ఇళ్ల నిర్మాణం చేపట్టడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆధార్ కార్డులు ఉన్న వారందరికీ జాబు కార్డులో అందించి ఉపాధి హామీ పనులు కల్పిస్తామన్నారు. 100 రోజుల్లో సుమారు రూ.20వేల వరకు ఆదాయం వస్తుందన్నారు. ఉపాధి హామీ పనులను ఎస్‌టిలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపిడిఒలు, తహశీల్దార్లు, విఆర్‌ఒలు, గ్రామ కార్యదర్శి సమిష్టిగా ఎస్‌టిల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఐటిడిఎ అధికారులు ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ఎస్‌టిల సమస్యలు పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఎస్‌టి ఇంటికి సంవత్సరంలోగా కొళాయి కనెక్షన్ ఇస్తామని కలెక్టర్ తెలిపారు. ఎఆర్‌డి సంస్థ నిర్వాహకులు బషీర్ గిరిజనుల సమస్యలను కలెక్టర్‌కు వివరించి వినతి పత్రాల అందజేశారు. ఈ పర్యటనలో ఆర్‌డిఒ వంశీకృష్ణ, హౌసింగ్ పిడి వేణుగోపాలు, ఐటిడిఎ పిఒ పరిమళ, కొడవలూరు తహశీల్దార్ స్ఫూర్తిరెడ్డి, ఎంపిడిఒ వెంకట సుబ్బారావు, ఎంపిపి గాలి జ్యోతి, సర్పంచి సుప్రియ, వివిధ శాఖల అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని పార్లపల్లి ఎస్‌టి కాలనీ శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆనంద్ సందర్శించి అక్కడ వాళ్ళు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గిరిజనులు కొన్నేళ్లుగా పార్లపల్లి ఎస్‌టి కాలనీలో నివాసం ఉంటున్నామని, తాగేందుకు నీరు, కరెంటు బాత్రూంలు, నివాసం ఉండేందుకు ఇల్లు గానీ సరిగా లేవని ప్రభుత్వాలు మారుతున్నాయి గానీ తమను పట్టించుకునే వారు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దానికి స్పందించిన జిల్లా కలెక్టర్ తక్షణమే వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేయాలని ఎంపిడిఒ నగేష్ కుమారికి ఆదేశించారు. మండల రెవెన్యూ అధికారి తహశీల్దార్ చంద్రశేఖర్‌ను ప్రతి ఒక్కరికీ ఆధార్ కార్డులు ఫోన్ నెంబర్‌తో లింక్, ఏ విధంగా చేయాలని రేషన్ కార్డులు అందించి రేషన్ సరుకులు అందజేయాలన్నారు. ఎన్‌ఆర్‌ఇజిఎస్ ద్వారా ప్రతి కుటుంబంలోని వారికి జాబ్‌కార్డు ఇప్పించి పని దినాలు కల్పించాలని ఆదేశించారు. త్వరలో ప్రభుత్వంతో సంప్రదించి అందరికీ పక్కా ఇళ్లు నిర్మిస్తామని హామీనిచ్చారు. ప్రభుత్వం తరఫున వచ్చే సంక్షేమ పథకాలను గిరిజనులకు అందజేయాలని అధికారులను ఆదేశించారు.

విద్యార్థినిపై దాడి

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పదవ తరగతి విద్యార్థిని రోహినాపై అదే గ్రామానికి చెందిన చెరుకూరి మదర్ సాహెబ్ కత్తితో దాడి చేసి గాయపరిచాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన రోహినాను కుటుంబ సభ్యులు హుటాహుటిన ఉదయగిరి ప్రభుత్వ ఆసుపత్రి తరలించి వైద్యం అందించారు. ఇరువురు కుటుంబాలకు గతంలో పాత కక్షలు ఉన్న నేపథ్యంలో పలుమార్లు విద్యార్థినిని అసభ్యంగా దూషిస్తూ, బెదిరించి భయ భ్రాంతులకు గురి చేస్తున్నాడని కుటుంబ సభ్యులు ఆరోపించారు. గురువారం సాయంత్రం హైస్కూల్ నుంచి ఇంటికి తోటి స్నేహితురాలితో హోమ్‌వర్క్ చేసుకుంటుండగా అసభ్య పదజాలంతో విద్యార్థినిని ఇష్టానికి పెడుతూ దాడికి పాల్పడ్డాడని తల్లిదండ్రులు తెలిపారు. విద్యార్థిని తల్లిదండ్రులు దాడి చేసిన వ్యక్తిపై పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు.

తడవర్తి వాసుకు సత్కారం

ప్రజాశక్తి-కావలి : రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ కమిటీ డైరెక్టర్‌గా "తడవర్తి వాసు" నియామకమైన సందర్భంగా శుక్రవారం కావలి సెవెన్ లైన్స్ సభ్యులు "తడవర్తి వాసు"కు శాలువాలు కప్పి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. సెవెన్ లయన్స్ సభ్యులు గాదంశెట్టి వేణుగోపాల్, పాదర్తి నాగరాజు, సువర్ణ హోమ్ నీడ్స్ శ్రీనివాసులు, పెసల పవన్, పెట్లూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలని వినతి



ప్రజాశక్తి-వింజమూరు : వింజమూరులోని బట్టువారిపాలెం రోడ్డులోని ఇంజనీరింగ్ కాలేజీ వద్ద భవన నిర్మాణ కార్మికులకు కేటాయించిన ఇళ్ల స్థలాల కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని మండల సిపిఎం కార్యదర్శి భాస్కర్ రెడ్డి కోరారు. ఈ మేరకు శుక్రవారం రెవెన్యూ, పంచాయతీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 2011వ సంవత్సరంలో భవన నిర్మాణ కార్మికులకు ఇక్కడ ఇళ్ల స్థలాలను కేటాయించడం జరిగిందని తెలిపారు. అప్పటి నుండి ఇప్పటివరకు ఆ ఇళ్ల స్థలాలలో ఎలాంటి నీటి వసతి గానీ కరెంట్ గానీ ఏర్పాటు చేయలేదన్నారు. ఈ విషయంపై ఎన్నోమార్లు సంబంధిత అధికారులకు తెలియజేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. గత సంవత్సరం జగనన్న కాలనీ వద్ద ప్రాంతంలో ఏర్పాటు చేసిన చేసిన వద్ద నీటి వసతి, కరెంటు వసతులు అన్ని ఏర్పాటు చేశారు కానీ భవన నిర్మాణ కార్మికులకు కేటాయించిన స్థలంలో ఎలాంటి వసతులు ఏర్పాటు చేయలేదన్నారు. కావున రెవెన్యూ అధికారులు పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి భవన నిర్మాణ కార్మికులకు కేటాయించిన ఇళ్ల స్థలాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని మండల సిపిఎం కోరుతుందన్నారు.

చెక్కులు అందజేత



ప్రజాశక్తి-ఉదయగిరి : విజయవాడ వరద బాధితుల సహాయార్థం నియోజకవర్గంలోని దాతలు, టిడిపి, జనసేన, బిజెపి, నాయకులు అందజేసిన రూ.20,3,655లను ఎంఎల్ఎ కాకర్ల సురేష్ అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు చెక్కుల రూపాన అందజేశారు. ఈ సందర్భంగా వరద బాధితుల కష్టాలను తెలుసుకున్న సేవాభావం కలిగిన వివిధ ప్రాంతాల వారు నియోజకవర్గంలోని నాయకులు స్వచ్ఛందంగా ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌కు చెక్కుల రూపాన విరాళాలు అందజేశారు. ఆ చెక్కులను మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం తరపున ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ముఖ్యమంత్రికి అందజేశారు.

ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై

26న ఆందోళన



మాట్లాడుతున్న పులిగండ్ల శ్రీరాములు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఎన్నికల హామీల్లో ఇచ్చిన వాగ్దానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేయకుండా వ్యతిరేక విధానాలపై ఈ నెల 26వ తేదీన ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఎపి రైతుసంఘం ఉదయగిరి అధ్యక్షుడు పులిగుండ్ల శ్రీరాములు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశ మొత్తంమీద రాజ్యాంగం ఏర్పడిన 26వ తేదీన రైతులకు మద్దతు ధర ఇస్తామని కేంద్ర ప్రభుత్వ నరేంద్ర మోడీ హామీనిచ్చారని నూతన విద్యుత్ చట్టాలను వెనక్కు తీసుకుంటామని హామీనిచ్చారని, వాటిని ఇప్పుడు విస్మరించారని వాటిని అమలు చేయాలని ఈ ఆందోళన చేపడుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్లను పెట్టనని ట్రూ అప్ ఛార్జీలు తీసేస్తామని హామీనిచ్చారని వాటిని విస్మరించి వచ్చే నెల వాటి నుండి విద్యుత్ చార్జీలు పెంచి స్మార్ట్ మీటర్ల ప్రీపెయిడ్ మీటర్ల పేరుతో వసూలుకు సిద్ధపడ్డారన్నారు. ఈ మీటర్లతో వినియోగదారులకు ఉరితాడులుగా మారుతాయన్నారు. సెల్లుకు రీఛార్జ్ కార్డు కరెంట్ మీటర్‌కు కొనుగోలు చేసిన కార్డు పరిమితి ముగియగానే కరెంట్ కట్ అయిపోతుందని దాంతో అనేక ఇబ్బందులను వినియోగదారులు ఎదుర్కొవాల్సి వస్తుందన్నారు. ఆరు సోమశిల నీళ్ల రాక వెలిగొండ ప్రాజెక్టు పూర్తికాక పోవడంతో ఉదయగిరి మెట్టప్రాంతం శాశ్వతంగా కరువు మండలంగా మిగిలిపోతుందన్నారు.

ప్రజాశక్తి-గుడ్లూరు : సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నవంబర్ 26న కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర జరిగే ధర్నాలు జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కందుకూరు సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర 26న చేపడుతున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. తోటి రైతు సంఘం నాయకులు దామర్లపుష్పయ్య, మద్దిశెట్టి జాలయ్య కోరారు. వీటన్నింటిని పరిష్కారం కోరుతూ దేశవ్యాప్తంగా 26న చేపట్టే ఆందోళనకు అన్ని రకాల ప్రజా సంఘాలు మేధావులు రాజకీయ పార్టీలు కలిసి వచ్చి కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు. రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య, సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి కోడె రమణయ్య, ఎంపిటిసి కాకు విజయ, సిఐటియు నాయకులు గడ్డం నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సభ్యులు పాల్గొన్నారు.



ఆత్మకూరులో...

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : 26వ తేదీన ఆత్మకూరు ఆర్డిఓ ఆఫీస్ వద్ద జరగనున్న ధర్నాలో ప్రతిఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు జివి శివప్రసాద్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని డాక్టర్ చెర్లో రామారెడ్డి భవన్ (సిపిఎం కార్యాలయంలో) సిఐటియు, రైతు సంఘం ఆధ్వర్యంలో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జి వి శివప్రసాద్ మాట్లాడుతూ ఆత్మభిత ప్రభుత్వానికి వ్యవసాయం జీవనాధారం వ్యవసాయ రంగంలో ఉత్పత్తి రైతులు, వ్యవసాయ కార్మికుల కీలకంగా ఉన్నారన్నారు. ఈ నేపథ్యంలో అత్యంత పవిత్రమైన నవంబర్ 26 రాజ్యాంగ దినోత్సవం రోజున దేశవ్యాప్తంగా 500 జిల్లాలో భారీ ఎత్తున రైతులు, కౌలు రైతులు వ్యవసాయ కార్మికులు ఐక్యమై అత్యంత న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం పోరాటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు ఆత్మకూరు నాగయ్య, కొండమూరి హజరత్తయ్య, జిల్లా కౌలు రైతుసంఘం నాయకులు గంట లక్ష్మీపతి, సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్ రాజు, అంగన్‌వాడీ యూనియన్ కార్యదర్శి రాధమ్మ, ఎస్‌డబ్ల్యూఎఫ్ కార్యదర్శి భాస్కర్, యుఇఇయు నాయకులు ఓంకార్, మున్సిపల్ సంఘం నాయకులు గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నియంత్రణపై సదస్సులు

ప్రజాశక్తి-కోవూరు : జిల్లాలోని ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల గీతాంజలి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీలో శుక్రవారం డ్రగ్స్ నియంత్రణపై ప్రథమ సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థులకు అవవన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్.పి. జి.కృష్ణకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో గౌరవ అతిథిగా రూరల్ డి.ఎస్.పి. శ్రీనివాసరావు, కళాశాల సెక్రటరీ ఎన్.సుధాకర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి పి.శ్రీనివాసులురెడ్డి, కలశాల ప్రిన్సిపాల్ సందీప్ కుమార్, జిల్లా వైద్యాధికారి అఖిలేష్ తదితరులున్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : క్రమశిక్షణ ప్రతిఒక్కరికీ ఉజ్వల భవిష్యత్తును సమాజంలో గౌరవాన్ని కల్పిస్తాయని ఆత్మకూరు డిఎస్‌పి వేణుగోపాల్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని రవితేజ కళ్యాణ మండపంలో సాంఘిక రుగ్మతల నియంత్రణపై ఆటో డ్రైవర్లు, కాలేజీ యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి వేణుగోపాల్, సిఐ గంగాధర్ రావు, ఎస్ఐ జిలాని మాట్లాడుతూ సెల్‌ఫోన్ మంచి కోసం వాడి మేధస్సును పెంపొందించుకొని అభివృద్ధి దిశగా యువత పనిచేయాలని కోరారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కె సి కృష్ణ, శ్రీనివాస పాఠశాల కరెస్పాండెంట్ సురేష్‌బాబు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : స్థానిక డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో మాదక ద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కావలి రూరల్ సిఐ రాజేశ్వరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కళాశాలలో "మాదక ద్రవ్యాల నియంత్రణ"పై జరిగిన అవగాహన సదస్సుకు కావలి రూరల్ సిఐ రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి, విద్యార్థులకు మాదక ద్రవ్యాల ప్రమాదస్థాయి, వాటిపై ఉన్న చట్టాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. డి.బి.ఎస్. ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వి.రావు, కళాశాల అడ్మిస్ట్రేషన్ ఆఫీసర్ జి.రమేష్ బాబు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టివి రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వరికుంటపాడు ఎస్ఐ ఎం.రఘునాథ్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థినీ, విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్, మహిళలపై అఘాయిత్యాల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాలకొండయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : నేతాజీ జూనియర్ కళాశాలలో సైబర్ నేరాలు, సాంఘిక రుగ్మతల నియంత్రణపై సిఐ వేమారెడ్డి, ఎస్ఐ రాజేష్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ మధారాభాషా పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని చదువుపై దృష్టి సారించాలని యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. పట్టణంలోని కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాలలో సిఐ శ్రీనివాసులు రెడ్డి మాదకద్రవ్యాల నివారణపై యువతకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఎస్ఐ సంతోష్ రెడ్డి, కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండల పరిధిలోని స్థానిక ఎపి మోడల్ స్కూల్ సంగం సర్కిల్ సిఐ వేమారెడ్డి, స్కూల్ విద్యార్థులతో సాంఘిక రుగ్మతల నియంత్రణపై అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఐ సైదులు, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

ప్రనజాశక్తి-ఉదయగిరి : గంజాయి మాదకద్రవ్యాలపై విద్యార్థులు యువత అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మేకపాటి వెంకురెడ్డి కళాశాలలో విద్యార్థులకు ఆయన అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని నందవరం ఆదర్శ పాఠశాలలో నేషనల్ యూత్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆత్మకూరు సిఐ గంగాధర్ పాల్గొని మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నివారణకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మర్రిపాడు ఎస్ఐ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ, విద్యాకమిటీ చైర్మన్ ఏలూరి రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-దగదర్తి : జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ఎస్ఐ జంపానికుమార్ శుక్రవారం దగదర్తి హై స్కూల్ విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. విద్యార్థులు, యువత సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులున్నారు.

ప్రజాశక్తి-వింజమూరు : నేతాజీ డిగ్రీ కళాశాల విద్యార్థులకు వింజమూరు ఎస్ఐ వీరప్రతాప్ గంజాయి మాదక ద్రవ్యాలు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. పోలీస్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బిట్రగుంట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని కావలి రూరల్ సిఐ పాపారావు, ఎస్ఐ బొజ్జ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్, ఆధ్యాపకులు, విద్యార్థులు తదితరులున్నారు.



పనులు పరిశీలిస్తున్న దృశ్యం

సిసి రోడ్డు పనులు ప్రారంభం

ప్రజాశక్తి-బిట్రగుంట

బోగోలు పంచాయితీలో బేతనిపేటలో ఎన్‌ఆర్‌జిసి రూ.5లక్షల నిధులతో సిమెంట్ రోడ్డును బోగోలు పంచాయతీ ఇన్‌ఛార్జ్, మాజీ ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు, సీనియర్ టిడిపి నాయకులు తిరుమలేష్ పర్యవేక్షణలో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి ఆదేశాల మేరకు బోగోలు పంచాయితీలో పెండింగ్‌ల ఉన్న సిమెంట్ రోడ్లు, డ్రెయినేజీ, ఎలక్ట్రికల్ అన్ని పనులను త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గడిచిన ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వ పాలనలో బోగోలు పంచాయతీ అభివృద్ధిలో కుంటుపడిందని, కావలి శాసనసభ్యులు కావ్య క్రిష్ణారెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాన్ని ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నారని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పూర్తయ్యేలా సంబంధిత అధికారులను సమన్వయం చేసుకొని ముందుకు వెళ్తున్నామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే రాష్ట్రానికి చంద్రబాబు నాయుడు, కావలి నియోజకవర్గ అభివృద్ధికి కావ్య క్రిష్ణారెడ్డి అవసరమని, కావలి ప్రజలు అభివృద్ధిని కోరుకున్నారు కాబట్టి అత్యధిక మెజార్టీతో కావ్య క్రిష్ణారెడ్డిని గెలిపించారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు గోచిపాతల సంజయ్, ఎస్‌కె సుభాని, స్థానిక టిడిపి నాయకులు గ్రామస్తులు తదితరులున్నారు.

ఆర్‌టిసి డిపోలో ఆర్ఎం తనిఖీ



ఉదయగిరిలో..

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి ఆర్‌టిసి డిపోలో జిల్లా ఆర్.ఎం. మురళిబాబు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన డిపో ఆవరణంలోని గ్యారేజీ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం సిబ్బందికి పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా ఉదయగిరి ఆర్‌టిసి డిపో సందర్శించామన్నారు. డిపోలో అన్ని బస్సుల సామర్థ్యాలు వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నామన్నారు.

ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని పార్లపల్లి గ్రామంలో కోవూరు నియోజకవర్గ ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకొని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడపాల జనార్ధన్ రెడ్డి, తాతా బాలకృష్ణ, రామిశెట్టి వెంకటేశ్వర్లు, పంది శ్రీనివాసులు, రావుల జయేంద్ర, పూండ్ల ఏసోబు, గ్రామప్రజలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యుటిఎఫ్ స్వర్ణోత్సవాలు



ఆత్మకూరులో...

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఉపాధ్యాయుల సమస్యల కోసం నిత్యం రాజులేని పోరాటాన్ని యుటిఎఫ్ చేస్తోందని యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని ఎల్‌ఆర్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల యుటిఎఫ్ స్వర్ణోత్సవ మండల మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మకూరు మండల అధ్యక్షులు ఎస్.మోహన్‌రావు అధ్యక్షత వహించారు. వక్తలు మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలుగా చెన్నుపాటి లక్ష్మయ్య అప్పారి వెంకటస్వామి, మైనేని వెంకటరత్నం, దాచూరు రామిరెడ్డి వంటి ప్రముఖులతో యుటిఎఫ్ స్థాపించి 50యేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో ఈ స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్నట్లు తెలిపారు. సాధించిన వాటిలో ప్రముఖంగా ఎన్‌జిఒలతో సమానమైన స్కేలు సాధించడం, విద్యార్హతలకు అనుగుణంగా ఇంక్రి మెంట్లు ఇప్పించడం, వంటి ఎన్నో బృహత్తర కార్యక్రమాలు సాధించడంలో ప్రముఖపాత్ర వహించిందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చలపతి శర్మ, కార్యదర్శి ఎం.గంగాధర్, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున, మర్రిపాడు మండల అధ్యక్షులు సుధాకర్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు శివప్రసాద్, ఖాదర్‌బాషా, మండల అసోసియేట్ అధ్యక్షురాలు ప్రసూన పాల్గొన్నారు.



అనంతసాగరంలో..

ప్రజాశక్తి-అనంతసాగరం : ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడే సంఘం యుటిఎఫ్ అని మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు రెడ్డి అన్నారు. శుక్రవారం ఎస్‌సికాలనీ ప్రాథమిక పాఠశాలలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ సంబరాల మహాసభను నిర్వహించారు. ఈ మహాసభకు మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి మోహన్ ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. అనంతరం మండల కార్యదర్శి ఎస్‌కె సాధిక్ సంఘం కార్యక్రమాలపై కార్యదర్శి నివేదిక ప్రవేశ పెట్టారు. దానిపై మహాసభలో పాల్గొన ఉపాధ్యాయులు చర్చించారు. అనంతరం యుటిఎఫ్‌లో పని చేసి ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులకు సన్మానించారు. యుటిఎఫ్ మండల అధ్యక్షులుగా వద్దిబోయిన వెంకటేశ్వర్లు రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కె సాదిక్‌లను మహాసభలో ఎన్నుకున్నారు. సీనియర్ నాయకులు సురేష్, వలీ అహ్మద్, ఖాజా రసూల్, అబ్దుల్ కరీం, శ్రీనివాసులు, రాజ్యలక్ష్మి, నాయబ్ జానీ, రహంతుల్లా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.